***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# 10 వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : నవంబర్ 3, 2016

## పోలీసు నిర్భందానికి, అక్రమ అరెస్టుకు 10 వామపక్షాల ఖండన

తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలంలో ప్రజలకు హానికరమైన దివీస్ ఫ్యాక్టరీ ఏర్పాటును ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ శాంతియుతంగా జరుగుతున్న సభను అడ్డుకొని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రావుల వెంకయ్యతో సహా వివిధ వామపక్ష, ప్రజాసంఘాల నాయకులను, వందలాదిమంది ప్రజలను అరెస్టు చేయడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి.

ఈ సందర్భంగా తుని రూరల్ సి.ఐ. చెన్నకేశవులు రాష్ట్ర కార్యదర్శి పి.మధు, మీడియా దృష్టిని తప్పించి నానా దుర్భాషలాడుతూ పిడిగుద్దులు, కాళ్ళతో కడుపుమీద, వీపుమీద తీవ్రంగా కొట్టారు. అదే విధంగా పార్టీ, ప్రజాసంఘాల నాయకులు డి.శేషుబాబ్జి, వేణుగోపాల్, కె.శ్రీనివాస్, రాజాలను డిఎస్పీ నాయకత్వంలో విపరీతంగా కొట్టారు. మహిళలపై లాఠీఛార్జి చేసి 10 మందిని తీవ్రంగా గాయపరిచారు. పోలీసుల దాడిలో కొందరు స్పృహకోల్పోయారు. పై నాయకులతో పాటు న్యూడెమోక్రసీ నాయకులు జె.వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు కె.సింహాచలంలను అరెస్టు చేశారు. పోలీసుల ఈ దుర్మార్గపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. బాధ్యులైన పోలీసులపై తగిన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

తొండంగి మండలం పంపాదిపేట గ్రామంలో ఏర్పాటు చేయతలపెట్టిన దివీస్ ఫ్యాక్టరీ వల్ల కాలుష్యం బారిన పడతామని అక్కడి ప్రజలు ఫాక్టరీ పెట్టడాన్ని వ్యతిరేకంగా గత కొన్ని నెలలుగా వివిధ రూపాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియజేస్తున్నారు. న్యాయమైన వారి పోరాటానికి మద్దతుగా నేడు తాండవాయిపేటలో శాంతియుతంగా జరుగుతున్న సభను అడ్డుకొని రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులతోపాటు 200 మంది ప్రజలను అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లలో వుంచారు.

ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా తక్షణమే ఫ్యాక్టరీ ఏర్పాటును ఆపివేయాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ పోలీసులను ప్రయోగించి ప్రజా ఉద్యమాలపై తీవ్ర నిర్భంధ చర్యలకు పాల్పడటాన్ని వామపక్షాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రజాతంత్రవాదులు, మేధావులు ప్రభుత్వ నిర్భంద చర్యలు ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

పోలీసుల నిర్బంధాన్ని నిరసించవలసిందిగా వామపక్షాలు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(వై.వెంకటేశ్వరరావు)**
సిపిఐ(యం)

**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(గుర్రం విజయకుమార్)**
సిపిఐ(యంఎల్)

**(యం.వెంకటరెడ్డి)**
యంసిపిఐ(యు)

**(ఎన్.మూర్తి)**
సిపిఐ(యంఎల్)లిబరేషన్

**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ